క్లుప్తంగా

శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయా భివృద్ధికి రూ లక్ష విరాళం



నగదు అందజేస్తున్న దాతలు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నంద వరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి శుక్రవారం ముంబైకి చెందిన జానకి బండారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళం అంద జేశారు. దాతలు నగదును ఈఓ రామాజన్‌కు ఇచ్చారు. ఈ మేరకు దాతలను సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమం లో ఆలయ మాజీ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బలపాలపల్లెలో తాగునీటి సమస్య పరిష్కారం

బేతంచెర్ల: మండల పరిధిలోని బలపాలపల్లెలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. మండల నిధులతో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి బోరువేయించారు. ఆర్‌డబ్ల్యూస్ డీఈ రమేష్ కుమార్ రెడ్డి, సర్పంచ్ చిన్న మద్దమ్మ ఆధ్వర్యం లో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైస్ ఎం పీపీ రంగస్వామి తాగునీటి మోటార్‌ను శుక్ర వారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సా ర్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయ కులు సుబ్రహ్మణ్యం, జయరామిరెడ్డి, తిమ్మయ్య, పాల సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నివాళి

బనగానపల్లె రూరల్ : స్థానిక యూటీఎఫ్ ప్రాం తీయ కార్యాలయంలో యూటీఎఫ్ పత్రిక సంపా దకులు, వ్యవస్థపకుల్లో ఒకరైన మైనేని వెంకట రత్నం వర్ధంతిని సంఘం మండల అధ్యక్షుడు ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైనేని వెంకటరత్నం సేవలను జిల్లా సహ అధ్యక్షులు సత్యప్రకాష్ గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, దస్తగిరి, సుధాకర్, క్రిష్ణయ్య, విజయ కుమార్, మల్లికార్జున లక్ష్మీనా యక్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



నగదు అందజేస్తున్న కౌన్సిలర్ రమణ

డోన్ టౌన్ : వైఎస్సార్ బీమా సదుపాయం కింద ప్రభుత్వం నుంచి రూ. లక్షను లబ్ధిదారురాలికి మంజూరైంది. ఈ మేరకు 16వ వార్డు సచివా లయం సంక్షేమ అధికారిణి అలివేలి శుక్రవారం కౌన్సిలర్ ఆర్టీ రమణ చేతుల మీదుగా లబ్ధిదారు రాలు కమలమణికి అందజేశారు.

ఆటోడ్రైవర్ కుమార్తె ఎస్ఐగా ఎంపిక

బేతంచెర్ల: పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెం దిన ఆటో డ్రైవర్ కుమార్తె నిర్మల ఎస్ఐగా ఎంపికై ఆదర్శంగా నిలిచింది. ఆటోడ్రైవర్ శేషాద్రి, నాగ లక్ష్మి దంపతుల 3వ కుమార్తె నిర్మల సివిల్ ఎస్ ఐగా ఎంపికైంది. వెల్దుర్తి మండలంలోని బాల యోగి గురుకుల పాఠశాలలో 10వ తరగతివ రకు, కోవెలకుంట్ల ఏపీ రెసిడెన్సియల్ ఇంటర్, విజయవాడలోని నవయుగ ఇంజినీరింగ్ కళాశా లలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ 2018 సం వత్సరంలో పూర్తి చేసింది. ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

నిధుల విడుదలపై హర్షం

కొలిమిగుండ్ల: గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు మం జూరు చేయడంపై జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు ఈనిధులు సమస్యల పరిష్కారా నికి ఉపయోగ పడుతాయని చెప్పారు. గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు మంజూరు చేయడం అభినంద నీయమని కృతజ్ఞతలు తెలిపారు.

డెంగీ పై అప్రమత్తంగా ఉండాలి

డోన్ రూరల్ : డెంగీ జ్వరాలు జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తబురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ కె.చంద్రశేఖర్ సూచించారు. మండల పరి ధిలోని లక్ష్మిపల్లి గ్రామంలో ఒకరికి డెంగీ జ్వరం రావడంతో శుక్రవారం వైద్య సిబ్బం దితో కలిసి ఆయన గ్రామాన్ని పరిశీలించారు. డెంగీ జ్వరం వచ్చిన వ్యక్తి ఇంటికి వెళ్లి సమా చారం తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగ తంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెం కట్‌కుమార్, పంచాయితీ సెక్రటరీ లక్ష్మినారా యణమ్మ, ఏఎన్ఎం శివమ్మ, ఆశావర్కర్ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన

డోన్ టౌన్ : సంక్రాంతి పర్వ దినాన్ని పురస్క రించుకొని పట్టణంలోని 21వ వార్డులో కౌన్సి లర్ షాధిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు పోటీపోటీగా ముగ్గులు వేశారు. న్యాయ నిర్ణేతగా ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ అధక్షురాలు శైలజ పాల్గొని విజేత లకు బహుమతులను అందజేశారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధక్షుడు పోస్టు ప్రసాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్,నాయకులు రాజేంద్రనాథ్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

మహమ్మద్‌ప్రవక్త అడుగుజాడల్లో నడవాలి

- పీస్ ఫౌండేషన్ వ్యవస్థపకులు బ్రదర్ సీరాజ్ ఉర్ రెహ్మాన్



బ్రదర్ ఉర్‌రెహ్మాన్‌తోపాటు ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డిని సన్మానిస్తున్న ముస్లిం సోదరులు



ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సీరాజ్ ఉర్ రెహ్మాన్

బనగానపల్లె రూరల్ : మహమ్మద్‌ప్రవక్త అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పీస్ ఫౌండేషన్ వ్యవస్థపకుడు బ్రదర్ సీరాజ్ ఉర్ రెహ్మాన్ సూచించారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని శ్రీ ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్ ఆవరణలో ముస్లింల పురోగతి ఎప్పుడు ఎలా, అనే అంశం పై సభ నిర్వహించారు. బ్రదర్ సీరాజ్ ఉర్ రెహ్మాన్, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సభకు హాజరయ్యారు. బ్రదర్ సీరాజ్ ఉర్ రెహ్మాన్ ముస్లింలను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజం లో నేను మాత్రమే బాగుండాలి అనే కోరుకునే వారు వైరస్ లాంటివారన్నారు. వీరి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మనం ఒక ప్రాంతంలో జీవిస్తున్నాం అంటే.... మన ద్వారా సమాజానికి లాభం చేకూరాలేతప్పా నష్టం ఏ మాత్రం నష్టం జరగకూడదన్నారు. భూలోకంలో ఉన్నవారిపై కరుణ చూపనివారికి పరలోకంలో నిరాశ తప్పదన్నారు. పరలోకంలో వారిపై దైవం కరుణ చూపించదనే విషయాన్ని గుర్తించి మెలగాలని సూచించారు. ముస్లిం అంటే మతం కాదని దైవవిధేయుడని అర్థం అన్నారు. మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడుచుకునేవా రన్నారు. ప్రతిఒక్కరూ మన సంపదనలో లేనివా రికి కొంత మేర దానధర్మం చేయాలని సూచిం చారు. అదేవిధంగా ప్రస్తుతం సమాజంలో జరగు తున్న తీరు... మనం వ్యవహరించాల్సిన తీరును ఈ సందర్భంగా బ్రదర్ సీరాజ్ ఉర్‌రెహ్మాన్ వివరించారు. అనంతరం బ్రదర్ సీరాజ్ ఉర్‌రె హ్మాన్‌తో పాటు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ముస్లిం షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, అత్తార్ జాహెద్, మహబూబ్‌వలి తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ హయంలోనే ముస్లింల రిజర్వేషన్ అమలు : ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయం లోనే ముస్లిం లకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముస్లిం లను ఉద్దేశించి మాట్లాడారు. కేవలం వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి పాలనలోనే ముస్లింలకు రిజర్వేషన్ అమలు అయ్యిందని, ఎంతోమంది ఉన్నత ఉద్యోగాల్లో స్థిరప డ్డారని గుర్తు చేశారు. ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్నందున ముస్లిం యూనివర్సిటీ అంశాన్ని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తనవంతుగా బనగానపల్లెలో ముస్లింల సమస్యల పరిష్కారనికి అంకితభావంతో కృషి చేశామన్నారు. శ్మశానవాటికను సుమారు రూ.69లక్షలతో అభివృద్ధి పరచామని, రూ.1.20 కోట్లతో షాధిఖానా నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా షీయా మతస్తులకు ప్రత్యేక ప్రార్థన మందిరం నిర్మిం చామని, ఈద్గాను కూడా సొంత నిధులుతో అభివృద్ధి చేశానన్నారు. ముస్లింలకు సంబంధించి నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించానని, మును ముందు ఇలాగే కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని హామీ ఇచ్చారు.

నేడు హెల్త్ సెంటర్‌ను ప్రారంభించనున్న మంత్రి బుగ్గన

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లెలో సుమారు రూ.80 లక్షల నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభిస్తారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పం చాయతీ చైర్మన్ చలం రెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామ ప్రజల, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

కోవెలకుంట్ల: విజయవాడ స్వరాజ్య మైదానంలో ఈ నెల 19న చేపట్టే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరా వాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసనాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి రాజ్యాంగ నిర్మాత 125 అడుగుల కాం స్యవిగ్రహాన్ని ఆవిష్కరించి జాతికి అంకితం చేయనున్నారన్నారు. భారత దేశానికి చక్కని రాజ్యాంగాన్ని అందించిన మేధావి అంబేడ్కర్ అని సేవలను కొనియాడారు. ఆయన విగ్రహావిష్కర ణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మన సంస్కృతి, సంప్రదాయాలను మరువ కూడదు



విజేతలకు బహుమతులను అందజేసిన దృశ్యం

బేతంచెర్ల: సంస్కృతి, సంప్రదాయాలను మరువ కూడదని వాసవీ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్కి సతీష్, జిల్లా పోగ్రామ్ కోఆర్డినేటర్ బళ్లాని సూర్య, ఇంటర్‌నేషనల్ పోగ్రామ్ కోఆర్డినేటర్లు ధనుంజయ, విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక అమ్మవారిశాల ఆవరణలో వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట సుబ్బయ్య గుప్త, రమణ, వనితా క్లబ్ వంకదారి సుబాషిణి, ఇం దుమతి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలు వరలక్ష్మి, విజయ లక్ష్మి, జయలక్ష్మి వ్యహహరించి విజేతలను ప్రక టించారు. హరిత జయంతి, మల్లిక, మల్లేశ్వరికి వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులు ఎయిర్ కూలర్, వాషింగ్ మిషన్, డ్రసింగ్ టేబుల్ అందజేశారు. బాలికల జూనియర్స్ విభా గంలో అమృత, హిమశ్రీ, అనూషలకు ప్రోత్సా హక బహుమతులను ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గుండా గోపాలు, అధ్యక్షులు కందగ డ్డల మోహన్‌రావు, వాసవీ, వనితా క్లబ్ చేతుల మీదుగా అందజేశారు.

కందకం నిర్మాణ పనుల పరిశీలన



కందకం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ, నగర పంచాయితీ చైర్మన్, కమిషనర్

బేతంచెర్ల: పట్టణంలోని కోటపేట, డ్రైవర్స్‌కాలనీ, గౌరిపేట కాలనీల సమీపాన రూ.3.70 కోట్లతో నిర్మిస్తున్న కందకం అభివృద్ధి, డ్రైనేజీ కాల్వ నిర్మాణ పనులను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు పరిశీలించారు. ఈసందర్భంగా కందకం అభి వృద్ధి పనులను వేగవంతం చేయాలని, నాణ్యతగా చేపట్టాలని కంట్రాక్టర్ కు సూచించారు. పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ శేఖర్ బాబు, రాజు నాయక్‌లతో వారు చర్చించారు. కార్యక్రమం లో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చం ద్రుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన భాస్కర్ రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, ఎద్దులన్న పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ నిర్మాణానికి రూ.6కోట్లు



చెక్కును అందజేస్తున్న కెడీసీసీ అధ్యక్షురాలు విజయ మనోహరి

డోన్ టౌన్ : పట్టణంలోని పాత బస్టాండ్‌లో నిర్మిస్తున్న బహుల అంతుస్థుల కూరగాయాల మార్కెట్ భవన నిర్మాణానికి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆప్కాబ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సంయుక్తంగా రూ.6 కోట్ల ఋణం మంజూరు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలి పారు. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.1.48 కోట్ల చెక్కును కర్నూలు కేడీసీసీ బ్యాంక్‌లో అధ్యక్షురాలు విజయ మనోహరి, బ్యాంక్ డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి, డోన్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు వైస్ చైర్మన్‌లు కొట్రికె హరికిషన్, జాకీర్‌లకు శుక్రవారం అందించారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ రామాంజనేయులు, అప్కాబ్ డీజీఎం విజయ్ కుమార్, బ్యాంక్ డీజీఎం సునీల్ కుమార్, డోన్ బ్రాం చి మేనేజరు లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మూడు రోజులపాటు నిర్వహిం చిన ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలు శుక్ర వారం ముగిసినట్లు ఎంపీడీఓ సయ్యదున్నీసా తెలి పారు. మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో 78 టీఎంలు వివిధ క్రీడలు ఆడేందుకు ఆన్ లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. వీరంద రికి సచివాలయ, మండలస్థాయిలో 68 మ్యాచ్‌లు నిర్వహించామన్నారు. మండస్థాయి రాణించి పురుషులు, మహిళలకు సంబంధించి ఐదు జట్ల చొప్పున నియోజకవర్గ పోటీలకు ఎంపికైనట్లు వెల్ల డించారు.

క్రికెట్‌లో సత్తా చాటిన చింతలాయిపల్లె జట్టు

కొలిమిగుండ్ల: స్థానిక ఉన్నత పాఠశాల క్రీడామైదా నంలో నిర్వహించిన మండల స్థాయి ఆడుదాం- ఆంధ్రా క్రీడా పోటీల్లో చింతలాయిపల్లెకు చెందిన క్రికెట్ జట్టు సత్తా చాటింది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అంకిరెడ్డిపల్లె జట్టుపై విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు సభ్యులకు ఎంపీడీఓ సాయికృష్ణ అభినంద నలు తెలిపారు.

సంతాపం



నీలి శివశంకర్ మృత దేహం వద్ద సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే

బనగానపల్లె రూరల్ : మండలంలోని క్రిష్ణ గిరి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయ కులు నీలిశివశంక ర్(58)గుండెపోటుతో శుక్రవారం మృతి చెం దారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామానికి చేరుకొని నీలిశివశంకర్ మృతదేహానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటామని మృ తుడికుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్‌రెడ్డి, సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, సురేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

సురక్ష.. ప్రజల ఆరోగ్యానికి రక్ష

కోవెలకుంట్ల: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తోందని రేవనూరు పీహెచ్‌సీ డాక్టర్లు విద్యాసాగర్, మహబూబ్ సుభాని అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నకొప్పెర్ల గ్రామ సచివాలయ పరిధిలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నకొ ప్పెర్ల, పెద్దకొప్పెర్ల, వల్లంపాడు, ఎం. గోవిందిన్నె గ్రామాలకు చెందిన 506 మంది ఓపీ నమోదు చేసుకు న్నారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు గతంలో కంటి పరీ క్షలు చేయించుకున్నవారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశావ ర్కర్లు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి... వ్యక్తి ఆత్మహత్యాయత్నం !

- పోలీసుల జోక్యంతో విరమించిన మేస్త్రీ

బేతంచెర్ల: ఆర్అండ్‌బీ పనులలో భాగంగా బ్రిడ్జిలు, వంతెనలు నిర్మిస్తూ జీవనం కొనసాగించే ఓ మేస్త్రికి 16 నెలలుగా కంట్రాక్టర్ బిల్లులు చెల్లించకపోవడం తో మనస్తాపానికి గురై సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు గ్రామానికి చెందిన కోలాటి సత్యనారాయణ, అతని కొడుకు సతీష్ (పీటీఆర్) కంపెనీకి సంబంధించి నిర్మాణాలను బేతంచెర్ల, డోన్ మండలాలకు చెందిన ఆర్ అండ్‌బీ పనులైన బ్రిడ్జిలు, వంతెనల పనులను కార్మికులచేత నిర్మిస్తు న్నారు. కార్మికులకు కూలి చెల్లించేందుకు అప్పులు చేశారు. అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడం .. కంట్రాక్టర్ పీటీఆర్ సంస్థ నిర్వాహకులు పలక పోవడంతో విసుగు చెందిన కోలాటి సత్యనారా యణ తనకు చావే శరణమని సెల్ టవర్ ఎక్కి ఆత్యహత్యా యత్నానికి పాల్పడ్డారు. సీఐ ప్రియతం రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని నచ్చజెప్పారు. కంట్రాక్టర్ 16 నెలలుగా రూ.10.40 లక్షలు చెల్లించ కుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని సీఐకి బాధి తుడు విన్నవించారు. న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో బాధితుడు సత్యనారాయణ సెల్ టవర్ నుంచి కిందికి దిగాడు. అనంతరం సీఐ పీటీఆర్ సంస్థ మేనేజర్ ప్రసాద్‌తో మాట్లాడారు. ఈనెల 20న డబ్బులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కథ సుఖాంతమైంది.

నేడు ఎమ్మెల్యే కాటసాని రాక

సంజామల: మండల పరిధిలోని రెడ్డిపల్లె, రామిరెడ్డి గ్రామలలో శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆల్వకొండ సచివాలయ పరిధిలోని రెడ్డి పల్లె గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, పేరుసోముల సచివాలయ పరిధిలోని రామిరె డ్డిపల్లెలో రూ.1 కోటితో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా పేద లకు భూ పంపిణీ, ఇళ్ల పట్టాలు అందజేస్తార న్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని రామ్మోహన్ రెడ్డి కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : ప్యాపిలి మండలంలోని నల్లమేకల పల్లి గ్రామంలోని 33 కేవీ విద్యుత్ స్టేషన్ ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని కొచ్చెర్వు సబ్ స్టేషన్ పరిధి గ్రామాలకు శని వారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గం టల వరకు కరెంటు సరఫరా ఉండదని ఏఈ నాగేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. వ్యవసాయానికి ఉదయం 5 నుంచి 10గం టల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామని ఏఈ వివరించారు.

నేడు ముగ్గుల పోటీలు

బనగానపల్లె : ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెద్ద కుమారుడు దివంగత కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత క్రీడామైదానంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు వరుసగా డబుల్‌డోర్ రిఫ్రి జిరేటర్, సింగల్ డోర్ రిఫ్రిజిరేటర్, ఎల్ఈడీ టీవీ, వాసింగ్ మిషన్, రైస్ కుక్కర్ అందజేస్తామ న్నారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొనే మహిళ లందరికీ ప్రోత్సాహ బహమతులు అందజేస్తామ న్నారు. ఉదయం 9 గంటలకు బోగిమంటలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోనే వాల్మీకులకు సముచిత స్థానం



కేక్ కట్ చేస్తున్న వాల్మీకి నాయకులు

ప్యాపిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే వాల్మీకులకు సముచిత స్థానం లభిస్తోందని ఆ పార్టీ జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ కొండయ్య, వాల్మీకి విభాగం నాయకులు సీబిల్లి రంగన్న, రంగస్వామి, రామానా యుడు, పాండు తెలిపారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరుపున కర్నూలు ఎంపీగా గుమ్మనూరు జయరాం, హిందూ పూర్ ఎంపీగా శాంతమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా తలారి రంగయ్య, ఆలూరు ఎమ్మెల్యేగా విరూపా క్షకు టికెట్ల కేటాయింపుపై మండలానికి చెందిన వాల్మీకి సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రప టం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వాల్మీకులకు రాజకీయంగా ప్రాధాన్యం ఇస్తున్న సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో వాల్మీకి సోదరులు పూజారి శ్రీనివాసులు, బంగి రాజు, రంగనాయకులు, వెంకటేశ్, గజ్జెల శ్రీను, నారాయణ, మద్దయ్య, కేశవులు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి



ఓటు ప్రాముఖ్యతను వివరిస్తున్న రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ టౌన్ : భవిష్యత్ బాగుండాలంటే అభివృద్ధికే పట్టం కట్టాలని మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొట్రికె హరికిషన్, జాకీర్, కౌన్సిలర్ దినేష్ గౌడ్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, పట్టణ అధ్యక్షు కురుకుందు హరి, నాయకుడు ఆర్ఈ రాజవర్ధన్, ఆఫీస్ ఇంచార్జ్ రాజేంద్రనాథ్‌రె డ్డి,బుగ్గన మన్మోహన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 32వ వార్డులో శుక్రవారం నిర్వహించిన మన ఓటు విలువ మన భవిష్యత్ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజలకు ఓటు విలువను వివరించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. గత 40 సంవత్సరాలుగా జరుగని అభివృద్ధి కేవలం నాలుగు సంవత్సరాల్లో చేసి చూపిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధి కారంలోకి తీసుకరావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ వెంగళ రెడ్డి, కౌన్సిలర్లు పాలుట్ల రఘురాంమీనాక్షి, ఆర్టీ రమణ,కో ఆప్షన్ మెంబర్లు రఫీ,రాజు,సచివా లయం కన్వీనర్లు మేడా రఘు,కృష్ణ,గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్...ఫ్లెక్సీల మయం!



ఆర్టీసీ బస్టాండ్‌ను ఫ్లెక్సీలతో నింపేసిన దృశ్యం

కొలిమిగుండ్ల: పండుగలు, రాజకీయ నాయకుల పర్యటనలు, ప్రజా సంఘాల నాయకుల కార్యక్ర మాలు ఇలా ఏ సందర్భం వచ్చినా కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునే హోర్డింగ్‌లా మారుతుంది. ప్రస్తుతం బస్టాండ్ ముందు భాగంలో ఫ్లెక్సీలతో కప్పేయడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతుంది. మూడు జిల్లాలకు సరిహద్దులో ఆర్టీసీ బస్టాండ్ ఉండటంతో ప్రయాణికులు రాక పోకలు ఎక్కు వగా సాగిస్తుంటారు. మహిళలు, వృద్ధులు,ఇ తరులు బస్సుల కోసం బస్టాండ్‌లో వేచిచూస్తుం టారు. బస్సులు కూడా కనిపించకుండా ఫ్లెక్సీలతో నింపేయంపై ప్రయాణికులు అస హనం వ్యక్తం చేస్తున్నారు.

విశ్వాసం విజయ సాధనకు మార్గం



వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సేవా సమితి సభ్యులు

డోన్ టౌన్ : మనిషిలోని అపారమైన విశ్వాసం, అనంతమైన శక్తి విజయానికి మార్గాలుగా ఉపయో గపడుతాయి అని స్వామి వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మలిశెట్టి జగన్‌మోహన్, గౌరవ అధ్యక్షులు సప్తశైల తిమ్మయ్య, అధ్యక్ష, కార్య దర్శులు నాగభూషణంరెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాసు లశెట్టి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి పురష్కరించుకొని శుక్రవారం ఎల్ఐసీ కార్యాలయం సమీపంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

డోన్ టౌన్: సమాజ సేవకు అంకితమైన మహానుభా వులను స్మరించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరి డెంట్ డాక్టర్ మహ్మద్ హనీఫ్, సామాజిక కార్యకర్త మమ్మద్‌రఫీ అన్నారు. వైద్య శాస్త్రంలో అనేక వ్యాధు లకు మందులు కనుగొన్న వైద్యుడు డాక్టర్ యల్లా ప్రగడ సుబ్బారావు, యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి పురష్కరించుకొని శుక్ర వారం స్థానిక ఆసుపత్రిలో వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో : యువజన దినోత్సవం పురష్కరించుకొని స్వామి వివేకానంద జయంతి, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార వాణి పత్రిక ప్రధాన సంపాదకులు మైనేని వెంకట రత్నం వర్ధంతిని యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. స్థానిక కార్యాలయంలో వారి చిత్ర పటాలకు ఆ సంఘం రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటసు బ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధాయులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కోవెలకుంట్ల: యువత స్వామి వివేకానందుని అడుగు జాడల్లో నడవాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం స్వామి వివేకానందుని 160వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, మేజర్ గ్రామ పం చాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, పరంధామ నిలయంలో ప్రకృతి సేవా పీఠం అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో ప్రకృతి పీఠం సభ్యులు సుబ్బయ్య, బాలనరసిం హ, సుబ్బరాయుడు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సంజామల: మండల పరిధిలోని గిద్దలూరు పుస్తక సంక్షిప్త కేంద్రంలో నిర్వహకులు మద్దిలేటి ఆధ్వర్యం లో స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా ఆచప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సందీప్, కృష్ణమూర్తి, విజయకుమార్, ఓబన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా జొన్న దిగుబడుల కొనుగోలు

బనగానపల్లె : ఆర్‌బీకేల ద్వారా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని ఏడీఏ రాజశేఖర్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయకార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆర్‌బీకేల ఇన్‌చార్జ్‌లల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ పంట నమోదు ఈకేవైసీ ఆదారంగా కందులు జొన్నలు కొను గోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కొనుగోలు విధివిధా నాలు, మద్దతు ధరలను ఆర్‌బీకే సిబ్బందికి ఆయన వివరించారు. రైతు సోదరులు జొన్న పంట కోతలు పూర్తికాగనే ఆర్‌బీకే కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ సుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు పండించిన జొన్న దిగుబ డులను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఏడీఏ సుధాకర్, ఏఓ నిరంజన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో ఆర్‌బీకే ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ మండల సలహా మండలి సభ్యులతో నిర్వహిం చిన సమావేశంలో వారు మాట్లాడారు. క్వింటా రూ. 3,180 ప్రకారం విక్రయిం చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అలాగే రబీలో సాగు చేసిన వివిధ పంటల వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. పకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టం సంభవిస్తే ఈ క్రాప్ ఆధారంగానే నష్ట పరిహారం అందించడం జరు గుతుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్ర నాథరెడ్డి, సలహా మండలి సభ్యులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.